
పూజల్లో పాల్గొన్న భక్తులు


నవాబుపేట మండలం చెన్నరెడ్డిపల్లిలో..


మహమ్మదాబాద్ మండలం గాధిర్యాల్‌లో..


దేవరకద్రలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న పండితుడు

కిటకిటలాడిన ఆలయాలు

శోభకృత్‌నామ సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పండితులు ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించారు. పిండివంటలతో పాటు షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసి దేవుళ్లకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో దేవతామూర్తుల పల్లకీసేవ, ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజాప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్


రాజాపూర్ మండలం వెన్నాచేడ్‌లో షడ్రుచులు పంపిణీ చేస్తున్న నాయకులు


జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పంచాంగశ్రవణం వింటున్న భక్తులు


మిడ్జిల్‌లో..


వేపూర్‌లో..


పాలమూరు శివాలయంలో..


పల్లీపురంలో..


మహమ్మదాబాద్‌లో..


మార్కెటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


జిల్లా కేంద్రంలోని ద్వారకామాయి బాబా మందిరంలో..


రాజాపూర్ మండల కేంద్రంలో పంచాంగశ్రవణం వినిపిస్తున్న పండితులు


జడ్చర్లలో పనిముట్లకు పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు


కోయిల్‌కొండలో పంచాంగ శ్రవణాన్ని వింటున్న ప్రజలు


మోతీఘణాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో..


కప్పెటలో శకటోత్సవం..

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ రూరల్: శోభ కృత్ నామ సంవత్సర త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను బుధవారం మండలంలోని జమిస్తాపూర్, ధర్మాపూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు రామచంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యుడు నాగ్యానాయక్, ఎం.శ్రీనివాసులు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, అశోక్, వెంకటేష్, మల్లప్ప, యాదయ్య, రజిత, కౌసల్య, నీలిమ పాల్గొన్నారు.

గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలి



కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించే వరకు రిలే దీక్షలు కొనసాగిస్తామని మండల సాధన సమితి జేఏసీ కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గార్లపహాడ్ గేటు వద్ద ఏర్పాటు చేసిన రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలనా సౌలభ్యం కోసం గార్లపహాడ్‌ను మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట జేఏసీ నాయకులు ఆంజనేయులు, రవి, రాజు, భానుగౌడ్, రాజు, చిన్న, మహేష్‌చారి, కృష్ణయ్య, దమాయపల్లి రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు అన్వర్‌పాష అనారోగ్యంతో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి అన్వర్‌పాషను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2008 పదో తరగతి పూర్వ విద్యార్థులు తన స్నేహితుడు అంజునాయక్ కొద్దిరోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో తోటి సహచరులంతా కలిసి కుటుంబానికి రూ.61వేల ఆర్థికసాయం అందించారు.

ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

జడ్చర్ల: ఆర్థిక ఇబ్బందులతో అసంపూర్తిగా ఇంటినిర్మాణ పనులు నిలిచిపోయాయని, నిర్మాణానికి సహకరించాలని బాల శ్రీను అనే వ్యక్తి నాలుగు నెలల కిందట తమ గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఎమ్మెల్యే స్పందించి ఇంటి పనులను పరిశీలించి ఆర్థికసాయం అందించారు. దీంతో ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావడంతో బుధవారం గ్రామానికి విచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మాలశ్రీను తన కుటుంబంతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రివర్స్ గేర్ పోటీలు



అడ్డాకుల: మూసాపేట మండలం మహ్మదుస్సేన్‌పల్లిలో ఉగాది పండగను పురస్కరించుకుని స్థానిక సర్పంచ్ నిర్మల బుధవారం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు గ్రామస్తులను అలరించాయి. 200 మీటర్ల దూరం ట్రాక్టర్లను ట్రాలీతో సహా రివర్స్ గేర్‌లో వెళ్లేలా పోటీలను నిర్వహించారు. 32 మంది డ్రైవర్లు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో వెంకటేష్‌కు మొదటి బహుమతి, చెన్నయ్యకు రెండో బహుమతి, బాల్‌రెడ్డికి మూడో బహుమతి లభించాయి. సర్పంచ్‌తో పాటు దాతల సాయంతో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భజన


భజనలు చేస్తున్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఇంటింటా అయ్యప్ప భజన–మన ఇంట్లో భజన కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ప్రారంభించారు. స్థానిక ఏనుగొండలో కేశవులు స్వామి ఇంట్లో గంట పాటు అయ్యప్ప భజనలు నిర్వహించారు. ఉగాది నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంట్లో ఆధ్యాత్మికశోభ సంతరించుకోవాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఇంటింటా అయ్యప్ప భజన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రతి బుధవారం రాత్రి 8 నుంచి 9గంటలకు ఇంటింటా అయ్యప్ప భజన–మన ఇంట్లో భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్, గురుస్వామి, నారాయణ, రామేశ్వర్, సుబ్రమణ్యం, హన్మంతు రెడ్డి, సతీష్, కేశవులు, భాను, శేఖర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జల్దిబిందె వేడుకలు


ఇబ్రహీంనగర్‌లో జల్దిబిందె ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కోయిల్‌కొండ: మండలంలోని ఇబ్రహీంనగర్‌లో బుధవారం ఉగాది సందర్భంగా అభయ ఆంజనేయస్వామి జల్దిబిందె, పల్లకీసేవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలోని ఎర్రజిన్నబావి నుంచి జల్దిబిందెను ఊరేంగిపుగా కోలాలు, భజనలతో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు తీసుకవచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

జడ్చర్ల టౌన్: టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 30, 31న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ మాదిగ ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును నిర్లక్ష్యం చేస్తున్నందుకు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా చలో ఢిల్లీ తలపెట్టినట్లు ప్రకటించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భీంరాజ్, తుంగశ్యామ్, శ్రీను, బాల్‌నాగయ్య, లక్ష్మణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన నాయకులు

శాలివాహనుడి జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో చక్రవర్తి శాలివాహన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ శాలివాహనుడు విక్రమార్కుడు పాలిస్తున్న రాజ్యాన్ని జయించి శాలివాహన శకంగా ప్రకటించుకున్న గొప్ప రాజు అని కొనియాడారు. జిల్లా కేంద్రంలో శాలివాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, ఉపాధ్యక్షుడు నాగప్ప, మల్లేష్, నర్సప్ప పాల్గొన్నారు.

కోయిలకొండకు ఆర్టీసీ సేవలు ప్రారంభం


కొత్లాబాద్‌లో బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

కోయిల్‌కొండ: మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆదేనుసారం కోయిల్‌కొండ నుంచి కోస్గికి ఆర్టీసీ బస్సును బుధవారం ప్రారంభించారు. బస్సు ప్రతిరోజూ ఐదు ట్రిప్పులు తిరుగుతుందని తెలిపారు. బూర్గుపల్లి, సూరారం, కొత్లాబాద్ సర్పంచ్‌లు చంద్రకళ, కరుణాకర్‌రెడ్డి, మల్లాలచరితలు గ్రామాల్లో ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. కోయిల్‌కొండ మీదుగా వయా ఖాజీపూర్, నల్లవల్లి, బూర్గుపల్లి, సూరారం, కోత్లాబాద్ మీదుగా కోస్గి వరకు వెళ్తుంది.

గండేడ్: ఉగాది పండుగను పురస్కరించుకొని పగిడ్యాల్ రూటులో నూతనంగా ఆర్టీసీ బస్సు స ర్వీస్‌ను ప్రారంభించారు. గతంలో పరిగి నుంచి పగిడ్యాల్ మీదుగా కొత్లబాద్ వరకు బస్సు నడిచేది. కరోనా కారణంగా రద్దు చేశారు. దీంతో రెండేళ్లుగా పరిగి పగిడ్యాల్ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొండాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, రిటైర్డ్ కండక్టర్ గోపాల్ కొత్తగా ఏర్పాటైన కోస్గి డిపో అధికారులను సంప్రదించారు. దీంతో ఉగాదిని పురస్కరించుకొని పగిడ్యాల్ వద్ద బస్సును ప్రారంభించారు. కోస్గి నుంచి సల్కర్‌పేట్, బల్సూర్‌గొండ, పగిడ్యాల్ గ్రామాల మీదుగా కోయిల్‌కొండ వరకు ప్రతి రోజూ ఐదు ట్రిప్పులు బస్సు నడవనున్నది.

పంచాయతీ కార్మికులకు సత్కారం

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో ఉగాది పండగను పురస్కరించుకుని స్థానిక యువకులు గ్రామ పంచాయతీ కార్మికులను బుధవారం సత్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, ఉప సర్పంచ్ రఘుపతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌గౌడ్, యువకులు నరేష్‌సాగర్, రఘు, అశోక్, సతీష్, విజయ్ ఉన్నారు.


కార్మికులను సత్కరిస్తున్న యువకులు

నిత్యావసర సరుకుల పంపిణీ

చిన్నచింతకుంట: రంజాన్ పండగను పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టే 70మంది ముస్లింలకు మండల కేంద్రంలోని మదీనా మసీదు వద్ద మెర్సీ ఫర్ ఆల్ ట్రస్ట్ సభ్యులు ఫక్రుద్దీన్ అలీ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ అలీ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలు నెలరోజుల పాటు ముస్లింలు నిష్టతో చేపడుతారన్నారు. అందుకు పేద ముస్లింలకు ఇబ్బందులు కలుగకుండా నిత్యావసర సరుకులను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు రఫీఉద్దీన్, ఉపాధ్యక్షుడు జహంగీర్, మండల కోఆప్షన్ మెంబర్ మహెమూద్, పాష పాల్గొన్నారు.



సరుకులు అందిస్తున్న ఫక్రుద్దీన్ అలీ

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

దేవరకద్ర: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మేధావుల ఫోరం కన్వీనర్ బాలకృష్ణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలు, వాల్మీకి ఫొటోలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకులను చైతన్య పరచడానికి ఇంటింటికీ కరపత్రాలను, వాల్మీకి ఫొటోలను అందజేస్తున్నామని తెలిపారు. ఎస్టీ జాబితాలో ఉన్న వాల్మీకి కులస్తులను తిరిగి బీసీ–ఏలో చేర్చారని ఆయన తెలిపారు. వెంటనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు హరికృష్ణ, వెంకట రాములు, గుడిబండ రాములు, జగన్మోహన్, దినేష్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేద్దాం

రాజాపూర్: మండలంలోని రాయపల్లిలో దుర్గామాత ఆలయ నిర్మాణ పనులను మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కప్పేరి బచ్చిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్‌గౌడ్ పనులు ప్రారంభించారు. బుధవారం రూ.5.50లక్షలతో ఆలయ గోపురాన్ని నిర్మించేందుకు ఇద్దరు ముందుకు రావడంతో ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ గంగాధర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహులు గౌడ్, నాయకులు నరహరి, మహేష్‌గౌడ్, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, ఉద్దేష్‌గౌడ్, లింగంగౌడ్, నవీన్‌గౌడ్, మణిశంకర్, మల్లేష్, నాగరాజు, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

భూత్పూర్: మండలంలోని పోతులమడుగు పంచాయతీలోని గోపన్నపల్లిలో ఈ నెల 23 నుంచి 26 వరకు ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.